

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

## ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్, ఏప్రిల్ 4 : ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని వాటి సాధనకు శ్రమించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశా రు. వీ నరేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చే శారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేశారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

- ఇద్దరు యువకుల దుర్మరణం



ఇమ్రాన్(ఫైల్)



గౌస్ (ఫైల్)

సుల్తానాబాద్, ఏప్రిల్ 4 : ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారు జామున సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి శాస్త్రీనగర్ రాజీవ్ రహదారిపై జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామగుండంకు చెందిన ఇమ్రాన్ (28), మహ్మద్ గౌస్(34)శుక్రవారం తెల్లవారు జామున కరీంనగర్ వైపు నుంచి కారులో రామగుండం వెళ్తున్నారు. సుల్తానాబాద్‌లోని శాస్త్రీనగర్‌లో రోడ్డుపై అగి ఉన్న లారీని అతివేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇమ్రాన్, గౌస్ అక్కడికక్కడే మృతి చనిపోయారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు, పోలీసుల భావిస్తున్నారు. లారీని ఢీకొట్టిన కారులో సేఫ్టీ బెలూన్స్ తెరుచుకున్నా ఫలితం లేకుండా పోయింది. స్థానికుల సమాచారంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. మృతుల బంధువల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

### బాధిత కుటుంబాలకు సంతాపం

జ్యోతినగర్, ఏప్రిల్ 4: రామగుండం మసీద్ టర్నింగ్ ఏరియాకు చెందిన ఇమ్రాన్, మహ్మద్ గౌస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. సాయంతం మృతదేహాలు రామగుండం రాగా, ఎమ్మెల్యే నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాడె మోశారు.

## లారీ ఢీకొని యువకుడి మృతి

జ్యోతినగర్, ఏప్రిల్ 4: రామగుండం బీ పవర్‌హౌస్ డౌన్‌లో గురువారం రాత్రి 11గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని కరీంనగర్‌కు చెందిన దీకొండ అభిరామ్(18) మృతిచెందాడు. ఎన్టీపీసీ ఎస్ఐ2 మానస తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అభిరామ్ మంచిర్యాలలోని ఓ కంపెనీలో సేల్స్‌బాయిగా పని చేస్తున్నాడు. మోటర్ సైకిల్‌పై తన స్నేహితుడు పెద్దూరి అభిరామ్‌తో కలిసి కరీంనగర్‌కు వెళ్తుండగా బీ పవర్‌హౌస్ వద్ద లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో దీకొండ అభిరామ్ లారీ టైర్ల కిందపడ్డాడు. ఎడమకాలు నుజ్జునుజ్జు అయ్యింది. బాధితుడిని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించగా, అప్పటికి అభిరామ్ మృతి చెందాడు. మృతుడి మేనమామ హనుమాండ్ల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకోని విచారణ చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ముత్తారం, ఏప్రిల్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలాఇలా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా నైన్ పాకకు చెందిన కొత్తూరు నరేశ్ బేగంపేటలో బైక్ మెకానిక్ షాప్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి స్వగ్రామం వెళ్తుండగా మండల కేంద్రంలోని నాగులమ్మ వైన్స్ వద్ద అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నరేశ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ జీ నరేశ్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిని అంబులెన్స్ లో పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బైక్ వద్ద రెండు జతల చెప్పులు ఉన్నాయి. బైక్ పై ఒక్కరే ఉన్నారా? లేక మరో వ్యక్తి ఉన్నాడా అనేది తెలియరాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఠాణాను తనిఖీ చేసిన సీపీ

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 4 : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా గురువారం అర్ధరాత్రి తనిఖీ చేశారు. శాంతి భద్రతల విషయంలో, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, సిబ్బంది ఉన్నారు.

## మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి

జ్యోతినగర్, ఏప్రిల్ 4: ఎన్టీపీసీలోని కాంట్రాక్ట్ కార్మికుల ఈఎస్ఐ డిస్పెన్సరీలో అవసరమైన మందులు సమకూర్చి, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీని యూనియన్ కమిటీ బృందం సందర్శించింది. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించింది. ల్యాబ్‌లో వ్యాధి నిర్ధారణకు ఉపయోగించే కిట్లు, ఫార్మసీలో మందుల కొరతతో ఉందన్నారు. ఐదు నెలల నుంచి బీపీ, షుగర్‌క రెగ్యులర్‌గా వాడే మందులు లేక రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ఈఎస్ఐ డిస్పెన్సరీని దవాఖానగా మార్చి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ఇక్కడ ఇక్కడ యూనియన్ నాయకులు ఎం రామాచారి, దండ రాఘవరెడ్డి, టీ రవీందర్, జీ నాగభూషణ దేవేందర్, లక్ష్మన్‌మూర్తి, సీహెచ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## సింగరేణి హెచ్‌ఆర్‌డీ జీఎంకు సన్మానం

గోదావరిఖని, ఏఫ్రిల్ 4: సింగరేణి కొత్తగూడెం హెచ్‌ఆర్‌డీ జీఎంగా బాధ్యతలు చేపట్టిన జీ రఘుపతిని ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ శుక్రవారం సన్మానించారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీబాయి, జీవీటీసీ మేనేజర్ డీనేల్ కుమార్, శ్రావణ్‌కుమార్, దాసరి శ్రీనివాస్, వీరారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# పేదలు సంతోషంగా ఉండడమే లక్ష్యం



మంథని : బియ్యం పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు



ధర్మారం : బియ్యం పంపిణీ చేస్తున్న విప్ అడ్లూరి, కలెక్టర్ శ్రీహర్ష

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

మంథని, ఏప్రిల్ 4: పేదలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. స్థానిక శివ కిరణ్ గార్డెన్స్‌లో మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు సంబంధించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. దొడ్డు బియ్యం పంపిణీతో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందన్నారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. రేషన్ డీలర్ల సమస్యలపై సానుకులంగా ప్రభుత్వం స్పందిస్తుందన్నారు. పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ధర్మారం, ఏప్రిల్ 4: కటికెనపల్లి, మేడారంలో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు. మేడారంలో రోడ్డు, డ్రైయిన్ ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని విప్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 4: మండలంలోని పాలితం, కాసులపల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి, రాఘవాపూర్, గౌరెడ్డిపేటలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయరమణరావు ప్రారంభించారు.కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య యాదవ్, పెద్దపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్లస్వరూప-సురేందర్, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ఏడెల్లి శంకరయ్య, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, సందనవేని రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### పనిభారం తగ్గించండి

ఎండలు ముదిరి ఉపాధిపనులు చేయలేక పోతున్నాం. అధికారులు చేసిన పనిని, జరిగిన పనిని ఒప్పుకుంటలేరు.మా కష్టాన్ని చూసి మీరైనా పనిభారం తగ్గించి ఎండల నుంచి ఉపశమనం కల్పించాలంటూ అప్పన్నపేటకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు మొరపెట్టకున్నారు. దీంతో ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శిని పిలిచి వివరాలు తెలుసుకున్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి ఎండల దృష్ట్యా కూలీలపై పనిభారం తగ్గించాలని సూచించారు.

### పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి, ఏప్రిల్4:బసంత్‌నగర్, పాలకుర్తిలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ సన్నబియ్యం పంపిణీ ప్రారం భించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో రాంమ్మోహన్, ప్యాక్స్ చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ గంగాధరి రమేశ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనంలో ఎండుతున్న చెట్లు

- పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం



పల్లె ప్రకృతి వనంలో ఎండిపోయిన చెట్లు

ఓదెల, ఏప్రిల్ 4: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటి నిర్వహణను మరిచిపోవడంతో నీళ్లు లేక చెట్లు ఎండిపోతున్నాయి. పల్లెల్లో సైతం పట్టణాల్లోని పార్కులను తలపించే విధంగా పల్లె ప్రకృతి వనాలకు శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల నిర్వహణను పట్టించుకోడం లేదు. ఇందుకు మండలంలోని గోపరపల్లి పల్లె ప్రకృతి వనం నిదర్శనంగా నిలుస్తున్నది. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పల్లె ప్రకృతి వనంలోని చెట్లన్నింటికీ నీళ్లు లేక ఎండిపోతున్నాయి. పచ్చని చెట్లతో కనువిందు చేసిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిన చెట్లతో కళావిహీనంగా వెలవెలబోతున్నాయి. గ్రామపంచాయతీలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లను సైతం సమకూర్చింది. అయితే వాటిని సరిగా వినియోగించుకోవడం లేదని ప్రజల నుంచి నిరసనలు కూడా వ్యక్తం అవుతున్నాయి. గోపరపల్లిలో పల్లె ప్రకృతి వనాన్ని ఆనుకొని చెరువులో నీరు కూడా ఉంది. అయినా ఇక్కడ చెట్లు ఎండిపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వేసవిలో పల్లె ప్రకృతి వనాల్లో చెట్లు ఎండిపోకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాగా ఈ విషయమై జీపీ కార్యదర్శి నాగరాజును వివరణ కోరగా గ్రామ పంచాయతీకి నిధులు రావడం లేదన్నారు. సొంతంగా అప్పులు తీసుకువచ్చి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. చేయించిన పనులకు బిల్లులు కూడా రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

పెద్దపల్లి , ఏప్రిల్4: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం దుబ్బపల్లి శివారులో సర్వే నంబర్ 173లో ఉన్న పదెకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయగా, ఏప్రిల్ 3న ఆవునూరు భానుచందర్ పల్లె ప్రకృతి వనంలోని నాలుగెకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేశాడు. అందులో పొలం గట్టు వేయగా మంథని ఆర్ఐ ఫిర్యాదుపై పోలీసులు, భాను చందర్‌పై కేసు నమోదు చేశారని వివరించారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### దరఖాస్తు గడువు పొడిగింపు

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువును ఈనెల 14 వరకు గడువు పొడిగించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఆసక్తిగల యువత నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## మిలీనియం క్వార్టర్స్‌లో జీఎం పాదయాత్ర

గోదావరిఖని, ఏప్రిల్ 4: ఆర్జీ-1 పరిధి గంగానగర్ ఏరియాలోని సింగరేణి మిలినీయం క్వార్టర్స్‌లో జీఎం లలితకుమార్, గుర్తింపు సంఘం ప్రతినిధులతో కలిసి శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో కనీస మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీ వాసులు పేర్కొన్నారు. ఇక్కడ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోశం, మాదన మహేశ్, సంకె అశోక్, సిర్ర మల్లికార్జున్, గండి ప్రసాద ఏవీఎస్ ప్రకాశ్, జలపతి, ఆర్జీ-1 అధికారులు గోపాల్ సింగ్, కిరణ్‌బాబు, హన్మంతరావు, వరప్రసాద్ ఉన్నారు.

### జీఎంకు కృతజ్ఞతలు

ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ మిలీనియం క్వార్టర్స్ కాలనీని సందర్శించి సమస్యలపై స్పందించగా సీఐటీయూ సింగరేణి విభాగం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జీఎం సీఐటీయూ నాయకులతో కలిసి కాలనీ సమస్యలను తెలుసుకొని తక్షణమే స్పందించడం అభినందనీయమన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 4 : రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు ఉద్యోగుల కు సూచించారు. శుక్రవారం ఓసీపీ-1 ప్రాజెక్టు సీహెచ్‌పీ, బేస్ వర్క్‌షాప్ ఉద్యోగులను కలుసుకుని మాట్లాడారు. 2024-25 లో డివిజన్‌లో 104శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంపై ఉద్యోగులను అభినందించారు.కార్మిక సంఘాల నాయకులు రాంచంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, డీజీఎం కాశీవిశ్వేర్‌రావు, అధికారులు సత్యనారాయణ, నజీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ బదిలీ

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 4 : గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ రామలక్ష్మి జైపూర్‌కు బదిలీ అయ్యారు. రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా ఆమెను జైపూర్‌కు రెండో ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కోదండ రామాలయం పాలక మండలి లేనట్టేనా?

కోల్‌సిటీ, ఏప్రిల్ 4: గోదావరిఖనిలోని ప్రధాన శ్రీ కోదండ రామాలయానికి పాలక మండలి ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఆలయ కమిటీ చైర్మన్ పదవి తమకంటే తమకే వస్తుందని ఏడాది కాలంగా ఎవరి ధీమాలో వారున్నారు. కానీ ఇప్పటివరకు నామినేటెడ్ పోస్టును భర్తీ చేయడం లేదు. ఇటీవల రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు పాలక మండలిని ఎన్నుకునేందుకు ప్రభుత్వం జీవో కూడా జారీ చేసినా, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో నిలిచిపోయింది. దీనితో ఆశావహులు నిరుత్సాహానికి గురయ్యారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రతి ఏటా పండుగల సమయంలో మాత్రమే తాత్కాలిక ఉత్సవ కమిటీలతో నెట్టుకొస్తున్నారు. ఈ యేడైనా పాలక మండలి కమిటీని ఎన్నుకుంటారని ఆశతో ఎదురు చూస్తున్నా, నిరాశే ఎదురైంది. శ్రీరామ నవమి పండుగ దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఆలయానికి కేవలం ఉత్సవ కమిటీని మాత్రం నియమించారు.

## పోషకాహారం తీసుకోవాలి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 4: పోసకాహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జడ్జి స్వప్నారాణి అన్నారు. ప్రపంచ ఆరోగ్యదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దకల్వలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి మాట్లాడారు. విద్యార్థులకు ఆరోగ్య నియమాలు, సూచనలు, న్యాయపరమైన సలహాలు ఇచ్చారు. ఇక్కడ జీపీ కార్యదర్శి దేవరనేని నిషాంత్‌రావు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 4: ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. రాఘవాపూర్‌లోని ఎస్సీ కాలనీలో శుక్రవారం గ్రామస్తులతో సమావేశమయ్యారు. నేరాలు, నేర చరిత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలనారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## మేదరిబస్తీ వ్యాపారుల నిరసన

గోదావరిఖని/కోల్‌సిటీ, ఏప్రిల్ 4: గోదావరిఖని మేదరిబస్తీ రోడ్డులో ఇటీవల అధికారులు సింగరేణి క్వార్టర్లు కూల్చివేయగా, వాటికి ఆనుకొని ఉన్న దుకాణదారులపై క్వార్టర్ల యజమానులు వచ్చి తాళాలు వేశారు. దీంతో దుకాణదారులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి నిరసన తెలిపారు. ప్లకార్డులు చేతబూని తమకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు కూల్చివేసిన క్వార్టర్లకు సదరు వ్యక్తులకు మరోచోట క్వార్టర్లు కేటాయించారనీ, కానీ, ఆ క్వార్టర్లకు గతంలో ఆనుకొని ఉన్న దుకాణాలకు సంబంధించి తమకే అద్దె చెల్లించాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎస్సారెస్పీలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 4: రంగాపూర్ శివారులోని ఎస్సారెస్పీ కాలువలో శుక్రవారం సాయంత్రం స్థానికులు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించగా బసంత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ స్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పెద్దపల్లి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి వయసు దాదాపు 42 నుంచి 45 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలు తెలిసిన వారు బసంత్‌నగర్ ఎస్ఐ 8712656509లో సంప్రదించాలని సూచించారు.

## స్నేహితుడి కుటుంబానికి సాయం

మంథని రూరల్, ఏప్రిల్ 4: గుంజపడుగు గ్రామానికి చెందిన ఆరిసెనపల్లి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని చిన్ననాటి మిత్రుడు సుంకు రామ్‌చంద్ శుక్రవారం పరామర్శించి రూ. 50వేలు అందజేశారు. ఇక్కడ సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, సుంకు వెంకటేశ్వర్లు, రమేశ్, సదాశివ్, రాజశేఖర్, జగన్, శ్రీనివాస్, ప్రసాద్, కిరణ్, సురేశ్, రబ్బానీ ఉన్నారు.

## స్వచ్ఛంద సంస్థకు విరాళం



విరాళం అందజేస్తున్న ఎస్ఈ మాధవరావు

పెద్దపల్లి, ఏప్రిల్4: సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటుగా సమాజ సేవలోనూ ముందుంటున్నారని పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ కంకటి మాధవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల స్వచ్ఛంద సంస్థకు రూ. 20వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడారు. ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో నుంచి కొంత పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల స్వచ్ఛం సంస్థకు అందిస్తున్నారని తెలిపారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సాహంతో స్వచ్ఛందంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సాయం అందిస్తున్నారని చెప్పారు. ప్రతి నెల రూ. 20వేల చొప్పున అందిస్తున్నామని వెల్లడించారు. ఎస్ఈ వెంట విద్యుత్ ఉద్యోగులు ఉన్నారు.

### మిత్రుడి కుటుంబానికి సాయం



నగదు అందజేస్తున్న మిత్రులు

ఓదెల, ఏప్రిల్ 4: ఓదెల మండల కేంద్రానికి చెందిన రాచర్ల శంకర్ ఇటీవల బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడు. అతని కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. రూ.43 వేలు అతడికి కుటుంబ సభ్యులను శుక్రవారం అందజేశారు. ఇక్కడ మిత్రులు అయిలు స్వామిగౌడ్, సతీశ్, మహేందర్, కుమార్, రవీందర్, రాజేశ్, సాయి, శ్రీను, రవి, తిరుపతి, సతీశ్ ఉన్నారు.

## పరామర్శ

జూలపల్లి, ఏప్రిల్ 4 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ రాష్ట్ర నేత నల్ల మనోహర్‌రెడ్డిని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ హైదరాబాద్‌లో శుక్రవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మనోహర్‌రెడ్డి గాయపడ్డాడు. మూడు రోజుల నుంచి వెల్‌నెస్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

## చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ఏఫ్రిల్ 4: రైస్‌మిల్లు, ఇటుకబట్టీ, ఇతర ఇండస్ట్రీలలో పనిచేస్తున్న వలస కార్మికులకు మైగ్రేషన్, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే పనులు చేయించుకుంటున్న యాజమానులపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రామగుండం నగరకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగారపు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిఘా విభాగం, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ లేబర్ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## తాటి ముంజలతో అభిషేకం

సుల్తానాబాద్ రూరల్, ఏప్రిల్ 4: నారాయణరావుపల్లిలో గౌడ సంఘం, గొల్లపల్లి సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కాటమయ్య స్వామికి తాటి ముంజలతో అభిషేకం చేశారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పండుదాళ్లు కోయడానికి ముందుగా కాటమయ్య స్వామికి పూజలు చేయడం ఆనవాయితీ అని గౌడ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నారాయణరావుపల్లి మాజీ సర్పంచ్ మొల్గూరి వెంకటలక్ష్మి-అంజయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు నారాయణగౌడ్, సత్తయ్య, శ్రీనివాస్, పరశురాములు, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, ఎల్లయ్య, రాములు, అంజయ్య, మల్లేశం, రమేశ్, కొమురయ్య, సంపత్, శేఖర్, సంతోష్ కుమార్, సాయిదీప్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో గ్రాడ్యుయేషన్ డే

మంథని, మార్చి 4: స్థానిక కృష్ణవేణి హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే , సాంస్కృతిక క్రీడా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ.. మంథనిలో గత 15సంవత్సరాలుగా తల్లిదండ్రుల ఆశలకు, విద్యార్థి స్థాయి ఏదైనా ఫలితమే మా లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విశ్వభారతిలో..

జ్యోతినగర్, ఏప్రిల్ 4: ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాలలో యూకేజీ పూర్తితో ప్రైమరీ క్లాస్‌కు వెళ్తున్న 115మంది చిన్నారి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. పిల్లలు సెల్‌ఫోన్స్‌కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, హెచ్ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంసీహెచ్ వైద్యులకు అభినందన

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 4: జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అరుదైన శస్త్ర చికిత్సలు చేస్తున్న వైద్యులను కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారని డీసీహెచ్ఎస్ డాక్టర్ తెలిపారు. శుక్రవారం మాతా శిశు కేంద్రంలో డాక్టర్ కొండ శ్రీధర్ మాట్లాడారు. రెండు రోజుల క్రితం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిల్ల మేఘన ప్రసవం కోసం దవాఖానలో చేరింది. మేఘనకు కడుపులో కవలలు ఉన్నారని డాక్టర్లు నిర్ధారించారు. పుట్టే పిల్లల సంరక్షణ కోసం వివిధ రకాల పరీక్షలు చేసి ప్రసవ వేదనతో ఉన్న మేఘనకు అరుదైన పద్ధతిలో నార్మల్ డెలివరీ చేశారు. పాప, బాబులకు జన్మనిచ్చిందని తెలిపారు. తల్లీబిడ్డలకు క్రిటికల్ కేర్ అందించిన వైద్యులు ప్రియాంక, కృష్ణవేణి, సంధ్యలను ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు.

## సమస్యలు పరిష్కరించాలి

మంథని, ఏప్రిల్ 4: ఆర్టీసీ రిటైర్డు పొందిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో మంథని డిపో ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీఎం కార్యాయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గణేశ్, ఆర్ల సందీప్, వేల్పుల సురేశ్, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎస్ మంథని డిపో అధ్యక్షుడు పల్లెర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.


## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 4: ఈ నెల 2న గోదావరిఖనికి చెందిన న్యాయవాది నూతి సురేశ్‌కుమార్‌పై దుండగులు దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బార్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ పిలుపు మేరకు న్యాయవాదులు తమ విధులు బహిష్కరించారు. గోదావరిఖనిలోని అదనపు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, మూడు మున్సిఫ్ కోర్టుల్లో విధులు నిలిచిపోయాయి. ఇక్కడ బార్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ సభ్యులు జాగీరు రాజయ్య, పింగిళి విశ్వేశ్వర్‌రావు, గంట నారాయణతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 175 of 2025
In
E.P.No. 50 of 2024
In
ARB No. 753 of 2014
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mrs.T.VANI & Others ...Jdrs
NOTICE
To
Jdr No.4 THOTA RAMESH
S/o.Ramaswamy,
H.No.9-3-131, Vittal nagar, Godavarikhani, Peddapalli Dist.
Jdr No. 5 APPALA SHASHIKANTH
S/o. Amarnath,
H.No.17-2-237/23, NTR Nagar, Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 12.06.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- S.SANJAY KUMAR
Advocate for Award-Holder
Godavarikhani

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 173 of 2025
In
E.P.No. 51 of 2024
In
ARB No. 340 of 2013
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mr.Velpula Pochaiah & Others ...Jdrs
NOTICE
To
Jdr No.4 BADIKALA VENKATA RAJAM,
S/o. Rajam
H.No.9-7-117
Vittal nagar, Godavarikhani
Dist.Peddapalli.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 12.06.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- S.SANJAY KUMAR
Advocate for Award-Holder
Godavarikhani

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ Wanted Sales Executives @ Karimnagar, Unic Chem Technologies to make Best Future in Water Treatment Plants & Chemicals. Ph: 9573244611, raju@unicchem.com
NT-330931
PASSPORT LOST
★ I, Kokkula Ramesh, S/o. Kokkula Mallesham, H.No. 11-2-7, B.Y. Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, my Passport No. L2211280 Lost by travelling from my house to Busstand. If any one Find Please Call: 80081 56677.
NTK-00000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189